# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 26-03-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్థిక బిల్లు-2025కు లోక్ సభ ఆమోదం తెలిపింది.**
2. **ఆంధ్రప్రదేశ్ లో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**
3. **కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తోందని ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు.**
4. **తెలంగాణలో 3 ఎకరాల నుంచి 4 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది**
5. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం ఈనెల 30వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.**

==========================

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్థిక బిల్లు-2025కు లోక్ సభ ఆమోదం తెలిపింది. లోక్ సభలో ఆర్థిక బిల్లుపై నిన్న జరిగిన చర్చలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను అమలు చేయడానికి ఈ బిల్లుని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆలయాలు, ప్రార్థన మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు వస్తు, సేవల పన్ను -జీఎస్టీ నుంచి మినహాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఆర్థిక బిల్లు పారిశ్రామిక వస్తువులకి సంబంధించిన ఏడు కస్టమ్ టారిఫ్ రేట్లను తొలగించాలని ప్రతిపాదించిందని నిర్మలా సీతారామన్ వెల్లడిస్తూ....

వాయిస్ ..27.. సెకన్లు

కాగా బిల్లు ఆమోదంతో లోక్ సభలో బడ్జెట్ ప్రక్రియ పూర్తయింది. ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించాల్సి ఉంది. ఆ తర్వాత 2025-26కు సంబంధించిన కేంద్ర బడ్జెట్ ప్రక్రియ పూర్తవుతుంది.

--------------------------

ఆంధ్రప్రదేశ్‌లో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ సమస్యలపై ముఖ్యమంత్రి నిన్న దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ,

గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటిస్థలం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్..30 సెకన్లు

కాగా ఈరోజు కూడా జరగనున్న కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి పలు అంశాలపై చర్చించనున్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తోందని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. గుంటూరు జిల్లా అమరావతిలోని రాజధాని ప్రాంతంలో మంత్రి నిన్న పర్యటించి నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. శాసన సభ్యులు, అఖిల భారతీయ సర్వీస్ అధికారుల భవనాలు దాదాపు పూర్తయ్యాయని చెప్పారు. కాంట్రాక్టర్లతో చర్చించి నిర్మాణ సమస్యలను పరిష్కరించామని, 90 శాతం నిర్మాణ పనుల టెండర్లు పూర్తయ్యాయని నారాయణ పేర్కొంటూ...

వాయిస్ ..30.. సెకన్లు

---------------------------

తెలంగాణలో 3 ఎకరాల నుంచి 4 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందుకోసం 500 కోట్ల రూపాయలను విడుదల చేయగా, నిన్న ఒక్క రోజే 200 కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో రెండు రోజుల్లో నాలుగు ఎకరాల వరకు రైతు భరోసా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కాగా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 54లక్షల 74 వేల మంది రైతులకు 4 వేల 666.57 కోట్ల రూపాయల రైతుభరోసా నిధులు విడుదల చేసింది.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 120వ సంచిక ఈ నెల 30వ తేది ఆదివారం ప్రసారం అవుతుంది.“మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 28వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

తెలంగాణలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ఎల్బీసీ సొరంగంలో మరో మృతదేహం లభ్యమైంది. లోకో ట్రాక్ సమీపంలో రెండవ మృతదేహం ఉన్నట్లుగా సహాయక బృందాలు గుర్తించాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. మృతుడు ఉత్తరప్రదేశ్ కు చెందిన ప్రాజెక్టు ఇంజనీరు మనోజ్ కుమార్‌గా గుర్తించామని ఆయన తెలియజేస్తూ,

వాయిస్ .. 18సెకన్లు

---------------------------

వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ –వేవ్స్ సదస్సు ముంబైలో మే 1 నుండి 4వ తేదీ వరకు జరగనుంది. యానిమేషన్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్‌లో నూతన అవకాశాలను అన్వేషించడానికి వేవ్స్ సదస్సు కంటెంట్ సృష్టికర్తలు, పెట్టుబడిదారులను ఒకచోట చేర్చుతుంది. ఈ సదస్సు ప్రపంచ వినోద రంగ భవిష్యత్తును మార్చే అత్యంత శక్తివంతమైన ప్రయత్నంగా నిలుస్తుందని హిందీ చలన చిత్ర నటుడు అక్షయ్ కుమార్ సామాజిక మాధ్యమంలో విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో పేర్కొంటూ...

వాయిస్ ... 29 సెకన్లు

---------------------------

ఇండియన్ ప్రీమియర్ లీగ్–ఐపీఎల్‌లో భాగంగా గువహటి వేదికగా ఈరోజు రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది.

కాగా నిన్న అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 11 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో దక్షిణ దిశగా గాలులు వీస్తున్నాయని.. అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో పొడి వాతావరణం కొనసాగుతుందని, సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలుపుతూ,

వాయిస్ ... 23 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

======================